చివ్వకథ

దూరంగా శివాలయంలోంచి గంటలు వినిపించాయి. ప్రశాంతంగా వున్న ప్రకృతికి జోలపాట పాడుతున్నట్లు ఆ ధ్వని గాలిలో నెమ్మదిగా తేలుతూ వచ్చింది. పూరి చివర పూరిగుడిసెలో అరుగు మీద కాళ్లు ముడుచుకొని పడుకొని వున్న జానకమ్మ వులిక్కిపడి లేచి నెమ్మదిగా కళ్లు తెరచి చూసింది. ఓ వంక పడమట ఆకాశంలో మాయ మౌతూన్న ఎర్రదనం— మరో వంక నన్నగా జారుతున్న వీకటి.

'ఏమమ్మా! వీకటి పడి అరగంటైంది కదూ! ఇంకా దీపం వెలిగించలేదూ?' అనడిగింది ఆ దీపంపోటే పోతున్న ఓ స్త్రీమణి.

'ఇదుగో వెలిగిస్తాను. వీరో ఆలోచిస్తూ వుండిపోయాను పరధ్యానంగా.'

'అవును కాని పొద్దున్న ఎవరో వచ్చినట్టున్నారు. అతను రేపో మాపో తిరిగి వస్తాడని అన్నాడటు కదూ? ఎంతవరకూ నిజం?'

'ఏమో నాకు మాత్రం పూర్తి నమ్మకం లేదు.' అంటూ నిట్టూర్చింది. కొండకొనమీద నుంచి అంతులేని అగాధంలో పడిన అనుభవంవున్న వారికే ఆ బాధ అర్థమవుతుంది.

'రవణ మంచి వుద్యోగంలో వున్నాడట.అతను కూడా తిన్నగా వుంటే ఈ బాధ వుంటుందీ?... నువ్వు ఎంతెలా కుమిలిపోతున్నావో నాకు బాగా తెలుసు. కాని ఒక్క మాట చాలాకాలం నుంచి చెప్పాలనుకుంటున్నా. ఇలా కష్టాలు ఒకదానిమీద మరొకటి వచ్చిపడుతున్నా యిక దాని ఏ నుయ్యో గొయ్యో చూసుకోకు సుమా! మనం బతికేది మనకోసం కాని ఒకళ్లకోసం కాదు. నా బతుకు ఎలా బండలైందో చూడు! కాని నేను మాత్రం నవ్వుతూనే వున్నాను.' అంటూ సాగిపోయింది.

జానకమ్మ వెమ్మదిగా లేచి దీపం వెలిగించింది. చీకటి ఒక్కసారి చెదరిపోయింది. కాని ఆమె హృదయంలో అంధకారం పటాపంచలయ్యేది ఏనాడు? మళ్లీ అరుగు మీదకు వచ్చి శూన్యంలోకి చూస్తూ కూర్చుంది. ఇందాకా. ఆశాజ్యోతిలా ఆకాశంలో మెరిసిన ఎర్రదనం ఇంక లేదు. దాన్ని అంధకారం బంధించివేసింది. ఆ తోడంటే ఇద్దరమ్మాయిలు నవ్వుకుంటూ వెళ్లిపోతున్నారు.

జానకమ్మ కను గొలకుల్లో నీరు నిలిచింది.

ఒకప్పుడు తమా అంతేగా!

* * * *

గుప్పున సువాసన వీచింది. జానకి ఆప్యాయంగా ఆ పువ్వు లన్నిటినీ తల్లో తురుముకుంది. కళ్లకు ఇంతింత కాటుక పెట్టుకుంది. అద్దాల్లా వున్న చెక్కిళ్లకు ఇంకొంచెం పొడరు అద్దింది. నిలువు టద్దం ముందు నిలబడి ఓ సారి చూసుకుంది. మెళ్లో మంగళసూత్రం తళుక్కుమంది.

'అమ్మా! నేను ఆఫీసుకు పోతున్నా!' అంటూ అయిదేళ్ల బాబు వీణా నడుస్తూ వచ్చాడు. అతని చేతిలో పలకా, ఓ అట్ట ముక్కా, పెద్ద బాలశిక్షా వున్నాయి. జానకి గిరుక్కున వెనక్కి తిరిగి చూసి నవ్వింది.

'అమ్మ బాబోయ్! నువ్వు కలెక్టరువా?.... మేజిస్ట్రేటువా?

బాబు నిటారుగా నిలబడి 'కలెక్టరు'నీ' అన్నాడు.

గడియారం బరువుగా ఆరు కొట్టింది.

జానకి తుళ్లిపడింది. కామేశం అయిదున్నరకే వస్తానన్నాడు. ఆవేళ కొత్తగా వచ్చిన సినిమాకు వెడదామని ప్రోగ్రాం— ప్రతి క్షణం యుగంలా నడుస్తోంది. నిమిషానికి పదిసార్లు అరుగుమీదకు వచ్చి అటూ యిటూ చూసింది. కాని కామేశం ఊడ కనిపించలేదు. బాబు చేతిలో పలక నేలమీద జారిపడి పగిలింది.

'ఆ పలక ముక్కల్ని అతగ్గలనా?' అనుకుంది జానకి.

వెంటనే తన వైరితనానికి నవ్వొచ్చింది.

పక్కింటి కుర్రాడు పరుగెత్తుకొచ్చాడు.

'ఏవండోయ్ అత్తయ్యగారూ! కొంప మునిగింది.'

పరుగెత్తుకుంటూ రావడం వల్ల అతనికి వూపిరాట్టంలేదు.

'ఇరేదాకా లారీ కింద కామేశం మామయ్య గారు పడిపోయారు. అస్పత్రికి తీసికెళ్లారు. మరేమో లారీ డ్రైవర్ తప్పుతాగి వున్నాడు. చిత్తం వచ్చినట్లు పోనిచ్చాడు.'

మొదటి వాక్యం వినగానే జానకి కుప్పగా కూలిపోయింది. బాబు పలక ముక్కల్ని దగ్గర వుంచుతూ అతకటానికి ప్రయత్నిస్తున్నాడు.

నలుగురూ వచ్చారు. జట్కా బండి కట్టించారు. జనరల్ హాస్పిటల్‌కి పరుగెత్తారు.. అక్కడ కామేశం చివరి ఘడియల్లో వున్నాడు.

కామేశం వెమ్మదిగా అన్నాడు: 'చూడు చనల్లో జీవితం మీద ఏర్పడవలసిన అభిప్రాయంలో పరివర్తన తీసుకురాసాగాయి. దాని పర్యవసానం మంచో చెడో!

అనాడు తరగతిలో జరిగిన సంఘటన అతని భవిష్యత్తును చూపిస్తూ ఘంటారావం చేసింది.

మేష్టారు అడుగు పెట్టగానే 'నా పుస్తకం ఎవరో తీశారండి' అంటూ వో విద్యార్థి ఏడవటం మొదలుపెట్టాడు.

'ఎవర్రా తీసింది? నిజం చెప్పండి' అని గద్దించారు. అందరూ నిశ్శబ్దంగా వున్నారు. రెండో సారి అడిగేసరికి బాబు భయపడుతూ లేచినిలబడ్డాడు. అందరి గుండెలు ఆరచేతులో యిరుడిపోయాయి. వేష్టారిచేతిలో బెత్తం కంగారుగా అటూ ఇటూ తల వూగించింది. బాబు దొంగతనం కూడా చేస్తాడని ఎవరూ అనుకోలేదు.

మేష్టారూ! నేను నిజంగా చెబుతున్నానండి! ఇందాకా రవణ పుస్తకం దాచేస్తుంటే నేను కళ్లారా చూశానండి. నంచీ వెతకండి.' అంటూ తల పైకెత్తి చూశాడు. ఎదురుగా గోడ మీద నీలిరంగు సీరాతో రాసిన 'సత్యమునే పల్కుము' పెద్ద అక్షరాలు అతన్ని చూసి అర్థ పూరితంగా నవ్వాయి.

రవణ సంచిలో పోయిన పుస్తకాలు దొరికాయి. మరుక్షణం అతని వీపు మీద బెత్తం నృత్యం చేసింది. తలవంచుకుని అన్ని దెబ్బలూ సహించాడు కాని ఏడవలేదు.

సాయంత్రం స్కూల్ విడిచిపెట్టారు.

బాబు నెమ్మదిగా నడుస్తున్నాడు. తను చేసిన పని అతనికి పరిపాటనిపించింది. కాని నిజాన్ని మభ్యపరచలేకపోయాడు. అతని వైపకాల రవణ. మరో కుర్రాడు వస్తున్నారు.

'ఇవేళ నాకు దెబ్బలు తగిలాయని సంబరపడటంతో అయిందీ? రోజులు దగ్గర పడ్డాయి. నా తడాఖా చూపిస్తాను.' అన్న మాటలు అతని చెవిలో పడ్డాయి.

'అవ్రా! మీ వువ్వు తింటూ ఇదేం పని? మళ్లీ ముద్ద కోసం మీ యింటికి రావలసిందేగా!' అని తాళం వేశాడు ఆ కుర్రాడు. దూరంగా త్రాడుపాము పాకుతూ వెళ్లింది. దాన్ని చూసి బాబు జడుసుకున్నాడు: అమ్మో! ఒక వేళ కాటేస్తేనా!

బాబుకు జరగబోయేది బాగాతెలుసు. వెళ్లగానే రవణ ఉరిగిసదానికి పంచలు చిలవలు తగిలించి వర్ణించాడు. వాళ్లమ్మ తన్ను చావగొడుతుంది. మామయ్య అడుగు చప్పుడు కాకు డా అరుగు మీద మౌనంగా అటూ ఇటూ పచార్లు చేస్తాడు. అమ్మ వంటింట్లోంచి సజల నేత్రాలతో తనవేపే చూస్తుంది. నడుస్తున్న బాబు హఠాత్తుగా కాలవ గట్టుమీద చతికిలబడ్డాడు. రవణముందుగా వెళ్లి అతని కనుకూలమైన వాతావరణం సృష్టించుకోవటమే మంచిది.

ప్రశాంతంగా నీరు పారుతోంది. దూరంగా జీవితంలో విసిగి వేసారినట్టు చెట్లు అటూ ఇటూ వూగుతున్నాయి. కాలవ వొడ్డున అడుగుకుంటూన్న కప్పను పాము అతి జాగ్రత్తగా కబళించివేసింది. ముక్కలు ముక్కల్లో, అతుక్కోకుండా గాలిలో తేలుతూన్న పడవవాళ్ల గీతాలు ఏకటో అర్థం కాకపోయినా మూగ బాధ అతన్ని వేధించివేస్తోంది. నాన్న వుండివుంటే? అత్తయ్య మంచిదైతే? తనూ శ్రీమంతుడై వుంటే?.... ఊహా అన్నీ స్వప్నాలు. ఇందులో ఏదీ నిజం కాదు. అందరూ నవ్వుతూంటే తను ఎందుకు బాధపడాలి? అతని కళ్ల వెంబడి నమ్రాలు బయటపడ్డాయి.

'ఎందు కబ్బాయా! ఏడుస్తున్నావు?' పక్కన తిరిగాడు. అతని పక్కనే వో వ్యక్తి కూర్చొని వున్నాడు. అతనికి సుమారు ముప్పై ఏళ్లుంటాయి. గెడ్డం బాగా పెరిగింది. చింపిరి తల, కళ్లు కొంచెం ఎర్రగా వున్నాయి. చూస్తుంటే కొంత భయం వేసింది కూడా.

'ఏం లేదు!' అన్నాడు.

'చూడు! నేను మంచివాణ్ణికాను. ఏడ్చేవాళ్లను చూస్తే నా కసలు గిట్టదు. మర్యాదగా నిజం చెప్పేయ్!' అతని కళ్లు ఇంకా ఎర్రబడ్డాయి. బాబు జరిగినదంతా వర్ణించాడు.

'ఛీ! దొంగతనం చేయడం తప్పని ఎవరన్నారు? అలా అన్నవాడి బుర్ర రామకీర్తన పాడేట్టు చెయ్యాలి. వూరికే నరదాకి ఏనడైనా దొంగతనం చేస్తాడూ? దాని వెనకాల ఎంత బాధ దాగివుందో!'

బాబు కళ్లల్లో ఆశ్చర్యం నిశ్చల జలంలా కదలకుండా నిలిచింది.

'అయితే దొంగిలించటం తప్పు కాదంటారా?'

'కానేకాదు. అందరూ సమానంగా ఎక్కువ తక్కువలు లేకుండా వుంటే ఈ ద్వేషాలూ, అసూయలూ ఎందుకు వస్తాయి? ఒకడు పెద్ద బంగళాలో వుంటూ, కార్లో వూరేగుతూ, రోజుకు రెండు సినిమాలు చూస్తూ, పంచభక్ష్య పరమాన్నాలతో భోంచేస్తూ కాలం గడుపుతాడు. మరొకడు గుడిసెలో సగం కడుపు కూడా తిండి లేకుండా వుంటాడు అతను ఎలా సహించగలడు? న్యాయంగా పోతే ఏనీ దొంగలు. అందరికీ బుద్ధి చెప్పటం నీకు. నీలాంటి బ్రాంతి ఇవ్వంతా పోతే నీకు. నీలాంటి బ్రాంతి ఏర్పడ్డ బట్టలు వేసుకొని బిస్కెట్లు అంటూ జానకీ!.... జీవితం ఎవరికోసం నిలిచిపోదు. అది శాశ్వతమైంది కాదు. గడచిన కాలాన్ని మర్చిపోవాలి. నిన్ను మోసం చేశాను. విధి నన్ను వంచించింది. నీకోసం నేను చిల్లి గవ్వ కూడా మిగల్చలేదు. దాని ఫలితం నువ్వనుభవిస్తావు. కాని నేను కోరేది ఒక్కటే! ఏ పరిస్థితుల్లోను ఆత్మహత్యలాంటి అఘాయిత్యానికి ఒడిగట్టకు. నా బాబు దిక్కులేని వాడై పోతాడు. అతన్ని జాగ్రత్తగా.....'

అనంతాకాశం ఒక్కసారిగా ఆమె నెత్తిమీద కూలింది. నముద్రాలన్నీ కలిసి ఆమె మీద కక్ష సాధించాయి. నలుగురూ నాలుగు మాటలూ అన్నారు. డ్రైవరును ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందట. కొందరు విధిని గురించి వుపన్యాసం యిచ్చారు. కొందరు 'అంతా పూర్వజన్మ సుకృతం' అన్నారు. వాళ్లంటర్నీ—నిలిచిన నాటి అర్థాలు విడమర్చి చెప్పమని అడుగుదా మనిపించింది.

''మా నాన్న!''—అన్నాడు బాబు.

ఎవరో సమాధానం యిచ్చారు. 'ఇంకలేదు.'

జానకి అన్నయ్య ఆవూరికి ఏది వెళ్లి దూరంలో వుంటున్నాడు. అతనికి టెలిగ్రాం పరుగెత్తింది.

* * * *

అంత్యక్రియలు పూర్తయ్యాయి. కామేశం మిగిల్చిన కొద్దిపాటి ధనం ఖర్చయింది. గోదానం చేయకపోవడం వలన వైతరిణి నదిని దాటటం సాధ్యం కాక పోవచ్చు.

భవిష్యత్తును గురించి ఆలోచనలు జరిగాయి. జానకి ఆ వూళ్లో వుండడం ఎలాగూ సాధ్యం కాదు. నలుపు తెలుపులు తెలియని బాబు జీవితం నాతిలో దీపంలా వుంది. రామనాథం ఇల్లు అమ్మేశాడు. అనుకున్నంత ధర రాలేదు. ఆ డబ్బు తీసుకునివచ్చి చెల్లెలి కిచ్చాడు.

'ఎందుకన్నయ్యా! ఇకముందు నువ్వే మాకు దిక్కు. నీ దగ్గరే వుండనీ' జానకి కళ్లల్లో బరువుగా కదలబుతున్న మేఘాల్ని చూసి రామనాథం కళ్లు తుడుచుకున్నాడు.

జానకి 'మంచిరోజు' చూసుకొని బయలుదేరి అన్నయ్య ఇల్లు చేరుకుంది.

ఆమెకు లభించవలసిన స్వాగతం లభించింది. అన్నయ్యకు లోక వ్యవహారాలు బాగా తెలిసినవి.

శ్రీ

ఆర్. యం. చిదంబరం

భార్య ముందు కుక్కిన పేనులా వుంటాడు. ఆమెకోసం అతను స్వసుఖాలు చాలావాటిని త్యాగం చేశాడు కూడా.

వచ్చిన మర్నాటినుండి జానకి జీవిత మారింది. ఉదయం నాలుగు గంటలకు లేవగానే వంటింట్లో అడుగుపెడితే పన్నెండు గంటల దాకా విడుదల వుండదు. పని మనిషిని మాన్పించేసి ఆ పనికూడా ఆమె వెత్తినే రుద్దారు. రామనాథం హామీగా కుమిలిపోయేవాడు. అయినా జానకికి తృప్తి వుండేది. ఎలాగో ఒకలాగ బాబు చదువుకుని పెద్దవాడవుతాడు, సంకెళ్లు విడిపోతాయి.

అనుకోని సమస్యలుతలెత్తసాగాయి. వదినెకూ, బాబుకూ క్షణం పడేది కాదు. మనస్పూర్తిగా అతన్ని ద్వేషించింది. వదిన కొడుకు రమణకూ, బాబుకూ తరచు జగడాలు వచ్చేవి. వదిన ఒక్కొక్కప్పుడు బాబు వీపు సాపు చేసేది కూడా. ఇద్దరూ ఒకే తరగతిలో ప్రవేశించారు.

అయిదు సంవత్సరాలు బరువుగా కదలిపోయాయి.

జానకి ఎంతో మారింది. ముఖం మీద ముడతలు జారాయి. బాబు నాలుగో తరగతిలోంచి అయినా తరగతి లోకి ఫస్టుగా ప్యాసు అయ్యాడు. రమణకూ, చదువుకూ ఉత్తర దక్షిణ ధ్రువాల మధ్య వున్నంత దూరం. బాబును అతను ద్వేషించడానికి ఇది మొదటి కారణం.

ఇంక బాబు హృదయంలో అనంతమైన ఆలోచనలు చెలరేగాయి. అతను చిన్నప్పుడు అనుభవించిన జీవితం— వూహించుకున్న విషయాలు కదలకుండా అలాగే వుండిపోయాయి. పరిస్థితుల సుడిగుండంలో చిక్కుకున్నాడు. అతన్తో తతిమ్మా కుర్రాళ్లు కలిసి మెలిసివుండే వారు కారు. లాలించి ప్రేమించేందుకు తల్లికి తీరుబడి లేదు. చక్కా నవ్వుతూ మాట్లాడే మనుషులే అమ్మ జ్ఞప్తి కొచ్చినపుడల్లా గుండె ఆవేదనతో కొట్టుకొనేది. అమ్మ యింక నవ్వదు. అతనికి బాగా తెలుసు. తను కన్నీరు కార్చినా చూస్తూ తను కళ్లు తుడుచుకుంటుంది.. అంతేకాని వోదార్చే స్వాతంత్ర్యం ఆమెకు లేదు. అత్తయ్య చదువుకో నివ్వదు. నిమిషానికో పని చెబుతుంది. ఆమె కళ్లల్లోంచి వెలువడే విషజ్వాలల మధ్య అతను చిక్కుకున్నాడు.. అన్నీ కలిసి బాబు మనస్తత్వంలో, వూహల్లో, ఆలోచనల్లో జీవితం మీద ఏర్పడవలసిన అభిప్రాయం వుంటున్నాడనుకో. నీకెలా వుంటుంది? ఏడవడం పిరికిపందల తత్వం'

అప్పటికి చీకటి భయంకరంగా నవ్వింది. బాబు కంగారుగా లేచి బయలుదేరాడు.

ఆతనింట కొచ్చేసరికి రవణ ఏదో పాఠ చదువుతున్నట్టు నటిస్తున్నాడు.

'ఏరా! ఇంత ఆలస్యంగా వచ్చావు?' అనడిగింది జానకి.

అతను సమాధానం చెప్పలేదు. రవణ స్కూల్లో జరిగిన సంగతి ఎవరితోనూ చెప్పకుండా గుప్తంగా వుంచాడన్న సంగతి పడుకున్న తరువాత కాని తెలియలేదు.

వారం రోజులు గడిచాయి. ఒక్కసారైనా రవణ అతన్తో మాట్లాడలేదు.

తరగతిలో మేష్టారు అడుగుపెట్టారు.

'నా పుస్తకం ఎవరో తీశారండి' అని ఫిర్యాదు చేశాడు ఓ కుర్రాడు.అందరూ రవణ వంక చూశారు. మళ్లీ అదే సమస్య. మేష్టారు ప్రశ్నార్థకంతో తరగతి వంక చూశారు. రవణ వెమ్మదిగా లేచి నిలబడ్డాడు.

'బాబు ఆ పుస్తకాలు తీస్తుండగా నేను చూశానండి.'

పరిశీలన జరిగింది. బాబు సంచీలో పుస్తకాలు దొరికాయి.

'క్రితంసారి కూడా అతనే పుస్తకాలు తీసి నా సంచీలో వుంచాడండి ఇంటికి వెళ్లాక తీసుకుందామని. వృథగా నేను దెబ్బలు తిన్నాను.'

మేష్టారు కొన్ని క్షణాలు యోచించాడు. రవణ పరువుగా బలికే కుటుంబానికి చెందినవాడు. అతనిలాంటి పని చేయవలసిన అవసరం ఎన్నడూ లేదు. బాబు తినటానికి క్కూడా లేక మరొకరి మీద ఆధారపడి వున్నాడు. ఆ పుస్తకం అమ్మితే పావలా డబ్బులు వస్తాయో! కక్కుర్తి పడి వుంటాడు. రెండే నిమిషాల్లో ఆయన ఓ నిర్ణయానికి వచ్చారు.

'దౌర్భాగ్యుడా! ఎంతకాలంనుంచి ఈ పని చేస్తున్నావు? పైగా గౌరవంగా బతికే కుర్రాళ్ల మీదికి నేరం తోసేస్తున్నావు? అదొకటే తక్కువ నీ ముష్టి బతుక్కి' అంటూ కసిదీర కొట్టారు. ఎందుకో ఏటి వొడ్డున కనిపించిన మనిషి నవ్వి నట్టైంది. ఆ సాయంత్రం తతిమ్మా కుర్రాళ్లంతా కలిసి ఆతనికి 'దొంగ బాబు' అని నామకరణం చేశారు.

రవణ ఆతనిమీద పగ దీర్చుకున్నాడు—అంతే కాదు—అతని మనస్సుంతా కలుషితం చేశాడు. ఏడుపు ముంచుకొచ్చింది. ఎవరితో చెప్పుకుని ఏడవటం? నాన్న భూతకాలంలోంచి జారిగా నవ్వాడు. తన కోసం తను—ఎవరూ ఆదరించక పోయినా, ప్రేమించక పోయినా—తన కోసం-తల వంచుకుని నడచిపోతున్నాడు. దూరాన్నుంచి 'దొంగ' అన్న మాటలు గాలిలో తేలుతూ వచ్చి అతని చెవుల దగ్గర అణువులుగా చీలిపోయాయి. ఎదిరించే శక్తి లేదు. ఏటి వొడ్డన కూర్చున్నాడు—తనివితీర ఏడుద్దా మనుకున్నాడు—కాని ఏడుపు రాలేదు.

ఆ మనిషి నెమ్మదిగా వచ్చి పక్కన కూర్చున్నాడు. అతని ఆనవాలు పట్టడం కష్టతరమైంది శుభ్రంగా గెడ్డం గీసుకుని తల దువ్వుకుని కిళ్లీ నమలుతున్నాడు. మొహం నవ్వుతోంది.

'నాకు తెలుసు నువ్వెందు కేడుస్తున్నావో అందరూ నిన్ను దొంగ అన్నారు కదూ! కాని చూడు! నేను ఏడవటం లేదు. జానకి బాధ అనుభవించేది నేను. నీకు వచ్చే కష్టాలన్నీ నువ్వు కల్పించుకున్నవి. ఎదుటివాడు నిన్ను మోసం చేస్తుంటే ఇంకా నీతి— నిజాయితీ ఏవిటి? వజ్రాన్ని వజ్రంతోనే కొయ్యాలి. నువ్వు పిరికిపందవు కనక నిజం చెప్పావు.'

'అయితే హరిశ్చంద్రుడు పిరికిపందా?'

'తప్పకుండాను. విశ్వామిత్రుడు తననువంచించాడని తెలియగానే అతనిమీద ప్రతీకారం సాధించకుండా 'సత్యమో'' అంటూ అఘోరించాడు. ప్రతిఫలం ఏమిటి?'

'దొంగతనం చేయటం మంచిదే ననుకుంటాను. ఎలాగూ నవ్వుందరూ దొంగ కింద జమ కట్టారు' అన్నాడు బాబు నేల మీద పిచ్చిగా వేలుతో గీతలు గీస్తూ.

ఆ మనిషి నికటంగా నవ్వాడు.

'అదీ వివేకమంటే! సరైన త్రోవలో పడ్డావు. అంతేకాదు. ఆ విద్యలో నేర్పరితనం సంపాదించాలి. అందుకు నే వున్నానుగా! ఇవేళ నుండి నా శిక్షణలో వుండు.'

అయిదు నిమిషాలు నిశ్శబ్దంలో గడచిపోయాయి. ఏటి నీరు కొద్దిగా ఎర్రబడింది. నిన్న వున్న స్వచ్ఛదనం దాని కివేళ లేదు. పాపం! అది నిర్మలంగా వుందామనుకున్నా వుండలేకపోతోంది. బాబు అటు తిరిగాడు. అప్పటికే ఆ వ్యక్తి చీకటిలో చాలా దూరం నడచి వెళ్లిపోయాడు. నెమ్మదిగా నడుస్తూ ఇల్లు చేరుకున్నాడు. సున్నితంగా వున్న పాదాలు చాలాసార్లు కంకర రాళ్లతో ఢీకొన్నాయి.

'మాడండి! పిల్లలా ఎలా వస్తున్నావో! మనసరువు తీయటానికి వచ్చి పుట్టాడు.' అంది అత్తయ్య

'అయితే రంగం సిద్ధంగా వుందన్నమాట' అనుకున్నాడు

'నేను నిన్నదంతా నిజమేనా?' అరిచేడ రావునాథం. బాబు ఎవో చెప్పాలనుకున్నాడు కాని మాటలు పెగల్లేదు. నీరు నీడా, చెంప నీడా దెబ్బలు పడ్డాయి. జానకి అడ్డుపడింది. రవణ వోలోన నవ్వుకున్నాడు.

ఎనిమిది దాటింది. భోంచెయ్యమని ఎవరూ అడుగలేదు. ఆ యింట్లో లందరికి తను చేగ్గె పోయాడు. ఆకాశం వంక చూశాడు. నిర్మలంగా వుంది కాని పుట్టబుట్టండి చందమామను నల్లటి మేఘం కబళించివేసింది. తనకు తండ్రి లేంగుళ్ల తనివితీర ఏడ్చాడు.

అంతే మరణం పూర్తయింది. అత్తయ్యనూ, వేష్టారునీ, మనుష్యుల్నీ చూసి ఒకవేళ అనుకున్నాడు. అత నెవర్నీ ఇంకా లక్ష్యపెట్టడు. దెబ్బలంటే గడ్డి పరకలతో సమానం. నానికి సగం రోజులు బడి మొహం చూసేవాడు కాదు కాలవ గట్టుమీద తిరుగుతూ ఏ మానిడిపెట్టు కిందో కూర్చుని అలోచిస్తూ కాలం డిగేవాడు. రావునాథం అతన్ని విద్యార్థుల మందలించి చూశాడు. ఒడిలో మరో నాలుగైదు దొంగతనాలు జరిగాయి. దొంగ ఎవరనే ప్రశ్న రాలేదు. బాబు మాత్రం పరితోషిం అంటుకున్నాడు.

* * * *

సంవత్సరాలు దొర్లుతున్నాయి. జానకమ్మ నడుం విరిగేటట్లు చాకిరీ చేస్తోంది కనక ఆమెకూ, కొడుకుకూ తిండి లెంగలేదు. కాని తీరని సమస్యకు పరిష్కార మన్నట్టు రావునాథం వున్నట్టుండి గుండెపోటు వలన కన్నుమూశాడు. జానకమ్మ చలించలేదు. ఆమె ఎలాగూ రాణివాసం అనుభవించటం లేదు. ఆ యింట్లో చేసే పని మరో యింట్లో చేస్తే, సరి. ఎలాగోలాగ బతుకు గడచిపోతుంది. బాబుకు బాధ్యతలు తెలుస్తాయి.

'తన మొగుణ్ణి మింగేసింది. చాలనందుకు ఇక్కడ కొచ్చి నా కొంప ముంచింది.' అంటూ ఎదిన ధోరణి సాగిపోయింది. నెల రోజుల్లో ఆమె కూడా పుట్టింటికి ప్రయాణం కట్టింది.

ఆ వూరి చివర చిన్న గది తీసుకున్నారు. ఓ యింట్లో జానకమ్మ వంటలక్కగా కుదిరింది. ఎక్కడ తిరిగేవాడో ఏమో- బాబు రాత్రి తొమ్మిది గంటలకు ఇల్లు చేరుకునేవాడు. జానకమ్మ తత్వం కూడా చాలవరకు మారింది. బాబు గురించి ఆమెకు ఇదివరలో వున్న శ్రద్ధ ఇప్పుడు లేదు. ఆమె జీవించనూ లేదు; మరణించనూ లేదు. బాబు ప్రతి తరగతిలోను రెండు మూడు ఏళ్లు దండయాత్ర సాగిస్తున్నాడు. ఎవరో దొంగతో చెలిమి చేసి అతన్తో తిరుగుతున్నాడని ఆమెకు నలుగురు చెప్పారు. స్కూలుకు వెళ్లి అతని స్థితిగతులు ఎలా కనుక్కుంటుంది? చింపిరి తల—మాసిపోయి చిరిగిపోయిన లీర—లోతుకుపోయిన కళ్లు—ఆమెను చూసి 'అదుగో దొంగబాబు తల్లి! చూడు! అదుక్కు తినే దానిలా వుంది' అంటూ నవ్వుతారు. ప్రతి అణువులోంచి నిరాశ, ముసిలితనం అట్టుపోసం చేస్తున్నాయి. తన పరిస్థితి ఎలా వున్నా బాబు మాత్రం మంచి బట్టలు వేసుకుని జల్సాగా తిరుగుతున్నాడు. జేబు నిండా చిల్లర గలగల మంటుంది. సిగరెట్లు కాలుస్తూ ఏం కలలు కనేవాడో అతనికే తెలియాలి.

ఉన్నట్టుండి వారం రోజులపాటు ఎక్కడికో మాయమై తిరిగివచ్చాడు. జానకమ్మ జ్వరంతో మూలుగుతోంది. నెమ్మదిగా ఇంట్లో అడుగు పెట్టాడు.

'ఏరా! ఈ వారం రోజులు ఎక్కడికి పోయావు? నేను చిన్నదంతా నిజమేనా?' అని అడిగింది.

అతను వచ్చాడు.

'ఏవిటమ్మా నువ్వు చిన్నది? పక్క వూళ్లో కొత్త సినిమా వచ్చిందని వెళ్లాను. అక్కడ నాన్న గారి స్నేహితుడు కాంతారావు కనిపించాడు. మన పరిస్థితంతా విని కన్నీరు కార్చాడు.' అంటూ ఆగాడు.

అప్పటికే జానకమ్మ లేచి కూర్చుంది.

'ఆప్యాయంగా పిలిచి ఇంటికి తీసుకు పోయారు. వారం రోజులు వుండమని బలవంత పెడితే తప్పింది కాదు. ఇందులో నా తప్పేముంది? ఎన్ని రకాల పిండి వంటలూ....'

'ఆగు' నువ్వు చెప్పేదంతా నమ్మ మనేనా?' అంటూ అతని సమాధానం కోసం ఎదురుచూడకుండా పక్కనున్న వెదురుబద్ద తీసుకుని వెర్రి ఆవేశంతో కొట్టింది. చేతిమీద చర్మం కొద్దిగా తొలగి రక్తం బయటకు తొంగిచూసింది.

'ఆఖరుకు దొంగ తల్లి నయ్యాను. నీకోసం పడిన పాట్లు—ఆవేదనలూ అన్నీ—'ఆయాసంతో కూలబడిపోయింది. చిన్నతనంలో 'నేను కలెక్టరుని' అన్న దృశ్యం కళ్ల ముందర కనిపించింది. సన్నగా వెలుగుతున్న దీపం ఆరిపోయి గడంతా చీకటి ఆవరించింది. ఆరిపోయిన దీపాన్ని వెలిగించటానికి ఆమెకు ఓపిక లేదు.

బాబు నెమ్మదిగా అన్నాడు: 'నే నేం చేయనమ్మా నాకు చదువుమీద మనసు పోవటం లేదు. నలుగురికి మల్లే గొప్పగా బతికే యోగం లేదు. ఆ జీవితాన్ని వూహించుకుని తృప్తిపడలేను. నే నలా మారిపోయాను--కాదు--మీరందరు కలిసి నన్నలా మార్చారు. నేనూ కలెక్టరౌదామని కలల కన్నాను.'

వీధిలో ఎవరో టార్చిలైటుతో వెడుతున్నారు గాబోలు! దాని తాలూకు వెలుతురు ఓ క్షణం కిటికీ లోంచి నేల మీదకిజారి మళ్లీ మాయమైంది.

జానకమ్మ ఏమీ సమాధానం చెప్పలేదు. ఆ సాయంత్రం సంగతులన్నీ చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. బాబు పక్క వూళ్లో దొంగతనం చేస్తుండగా పట్టుబడిపోయి వారం రోజులు జైలుకు వెళ్లాడని అంతా తన అమాయకత్వం, మళ్లీ, ఎవ రేలాపోతే తన కెందుకన్న విరక్తిభావం.

ఆ మర్నాడే బాబు ఎక్కడికో వెళ్లిపోయాడు. తల్లితో చెప్పలేదు. కాని ఆమె వూహించుకోగలదు. అతను ఓ రకమైన జీవితాని కలవాటుపడిపోయాడు. ఇంక దాన్ని మార్చడం అసంభవం. రోజులు గడుస్తున్నాయి కాని అతని జాడమాత్రం లేదు. జానకమ్మ జీవితం మీద కృత్రిమ వాంఛను రగుల్కుకుని బతగ్గలుగుతోంది.

* * * *

ఆ వేళ వుదయం రవణ వచ్చాడు. అతను బాగా ఎదిగాడు. కాలేజీలో చదువుకుంటున్నాడు. ఏదో పనిమీద ఆవూరు వచ్చి జానకమ్మ క్షేమం కనుక్కోటానికి వచ్చాడు.

'అత్తయ్యా! నిజంగా అతన్ని వెడగొట్టిన వాణ్ణి నేను. ఇప్పుడు బాధపడి లాభంలేదు. కొందరు చెడిపోదామనుకున్నా చెడిపోరు. వాళ్లకు జీవితంలో సమస్యల్ని ఎదుర్కోనే మనస్థైర్యం వుంటుంది. కొందరు ప్రతి చిన్న విషయానికీ బాధపడి—మనస్సు పాడుచేసుకుని ఎక్కడో కనిపించని, దొరకని లక్ష్యంకోసం పాకులాడుతారు. బాబు అలాంటివాడు. అతన్ని పరిస్థితులు ఇష్టేమార్చేశాయి. అలాగనే పిల్లల్ని మంచి వాతావరణంలో పెంచాలి. నేను ఇలాంటి మనుష్యుల మధ్యగా పెరిగాను. నాన్నే ఇప్పుడే తెలుసున్నాయి. అతన్ని రెండుమూడుసార్లు పట్టణంలో కలుసుకున్నాను. దొంగతనంలో బాగా అరితేరాడు. అంతవరకూ ఎందుకు? ఒసారి నా జేబు కత్తిరించి, నన్ను గుర్తుపట్టి తిరిగిచ్చేసి క్షమించమన్నారు. తనకు బడికి పోటమంటే ఇప్పటికీ భయమట. ఖానీ చేయటానికాక్కూడా అంత భయంలేదట. అతని తత్వం అలా మారింది.

జానకమ్మ కళ్లలో నీరు నిండింది. ఇందులో తన కెంతవరకూ పాత్ర వుందన్న సంగతి ప్రశ్నార్థకంగా నిలిచిపోయింది.

'రవణా! నా కొక్కటే కోరిక వుంది! అతన్నో మాటు చూడాలి—అతన్ని బాగు చేద్దామనుకున్నాను.'

'అలాగే!— నాకు వూళ్లో వచ్చిపుంటాడా ఏమిటి? ఎందుకో అనాథ బతుకంతా?'

జానకమ్మ అలు దలిపట్టు నవ్వింది.

'నాకు బతకాలని లేదు— పిరికితనం కూడా ఎందుకు?'

రెండు గులాబీ మొక్కలు ఒక్కసారి జీవితాన్ని ప్రారంభించాయి. అందులో ఒకటి పుష్పించకుండానే అంత్యదశ నందుకుంది. ఆ తరువాత రవణ వుదయం వచ్చాడు. ఆవేళో, రేపో బాబు తప్పకుండా వస్తానన్నాడని చెప్పేపోయాడు.

* * * *

మళ్లీ శివాలయంలోంచి గంటలు వినిపించాయి.

జానకమ్మ తొమ్మిది గంటల దాకా చూసింది. నెమ్మదిగా తలుపులు వేసి కళ్లు మూసుకుని పడుకుంది. ఆమె పెదవులమీద తృప్తికరమైన చిరునవ్వు కనపడింది. బాబు మంచి ఉద్యోగంలో సలక్షణంగా వున్నట్టు—తన భర్త పక్కనే వున్నట్టు—మరో యిన్ని మల్లెపూలు తల్లో తురుముకునుని నిలువు టద్దం ముందర నిలుచుని తన సౌందర్యపు వైశాల్యాన్ని చూసుకున్నట్టు—కలలు వచ్చాయేమో!!

పదిన్నర దాటింది.

బాబు నెమ్మదిగా తలుపు తట్టి 'అమ్మా!' అని పిలిచాడు. జవాబు రాలేదు. మళ్లీ పిలిచాడు. పదిసార్లు పిలిచాడు. తలుపు దబదబ బాదాడు. జవాబు రాలేదు. న